జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం నుంచి ఈనెల 7వ తేదీ వరకు హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు, చలువ పందిళ్లు, స్వాగత తోరణాలను అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలీస్ సిబ్బంది కూడా బందోబస్త్ నిమిత్తం కొండగట్టుకు చేరుకోనున్నట్లు ఆలయ ఈఓ వెంకటేష్, మల్యాల సీఐ రమణమూర్తి లు తెలిపారు.

ధర్మపురి :ధర్మపురి కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన సముదాయంలోని అనుబంధ దేవాలయమైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 6న చిన్న హనుమాన్ జయంతి వేడుకలకు అన్ని ఏర్పాటు చేసినట్టు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- మంత్రులు కొప్పుల, ఎరబెల్లి, గంగుల
- అంబారీపేట నుంచి చెగ్యాం వరకు

రూ. 12కోట్లలో రోడ్డు నిర్మాణం

నవతెలంగాణ-వెల్గటూర్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు

రాష్ట్రాభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని మంత్రులు కొప్పుల ఈశ్వర్, పంచాయతీరాజ్ మంత్రి ఎరబెల్లి యాదకర్‌రావు, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మండలంలోని పైడిపెల్లి గ్రామంలో సీఆర్‌ఆర్ నిధుల నుంచి రూ.12కోట్లతో అంబారీపేట నుంచి చెగ్యాం వరకు రోడ్డు నిర్మాణానికి మంత్రులు పనులు ప్రారంభించారు. ముందుగా మంత్రులకు మహిళలు బతుకమ్మలతో కోలాటలు వేస్తూ నృతలతో డప్పు కళాకారులు స్వాగతం పలికారు. ముందగా అంబారీపేట చెగ్యాంతో పాటు పైడిపెల్లి పడకల్ రోడ్డు నిర్మాణానికి శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మంత్రులకు గజా మాలతో సత్కరించారు. అలాగే అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి బీఆర్‌ఎస్ జెండా ఎగురవేశారు. అనంతరం గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య , అతని సోదరుని చిత్రపటానికి పూల నివాళులు అర్పించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ఇదే గ్రామంలో పుట్టి ఇక్కడే పాఠశాలలో చదువుకుని ఇదే గ్రామానికి రాష్ట్ర మంత్రిగా రావడం అదృష్టంగా ఉందన్నారు. తాను మొదటి టిడిపిలో ఎమ్మెల్యే టికెట్ ఇప్పించి నా సోదరా తండ్రి సామానుడు దయాకర్‌రావు పిలవగానే వస్తానని చెప్పి ఇచ్చిన మాట కోసం వచ్చినందుకు ధన్యవాదములు తెలిపారు.మంత్రి కొప్పుల జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియడారు. పైడిపల్లి గ్రామం అనేది మోడల్ గ్రామంలో తీర్చిదిద్ది కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ.. అభివృద్ధి కార్యక్రమాలకు ఇప్పటి వరకు కొప్పుల ఈశ్వర్‌కు రూ. 80 కోట్ల నిధులు మంజూరు చేశానని,అన్ని నియోజకవర్గాలకు 15 - 20 కోట్లు చేస్తే ఇక్కడే మాత్రం ఇప్పటికీ చాలా వరకు అభివృద్ధికి మంజూరు మంజూరు చేయడం జరిగిందన్నారు.

అదేవిధంగా చెగ్యాం చెరువు నుంచి పొలాలకు నీరు అందడానికి బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి నిధులను కూడా మంజూరు చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర, జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత సురేష్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, డిసిఎంఎస్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, జడ్పీటీసీ బొడ్డు సుధారాణి,ఎంపీపి లక్ష్మి, ఏ ఎం సి చైర్మన్ పత్తిపాక వెంకటేష్, సర్పంచ్ గంగుల నాగేష్,వెల్గటూర్ బీఆర్ ఎస్ మండలం అధ్యక్షులు చల్లూరి రాం చందర్ గౌడ్, ఎండపెల్లి మండలం అధ్యక్షులు సింహచలం జగన్ అధికారులు పాల్గొన్నారు.

వేధింపులకు గురిచేసే నైజం బీజేపీదే..

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ప్రతిపక్ష పార్టీల నాయకులను తన జేబు సంస్థలైన ఈడీ, సీబీఐలతో వేధించే నైజం బీజేపికి ఉందని తనపై చేసిన ఆరోపణలు పూర్తి నిరాదాంమైనవని ఎదుటి మనిషికి నష్టం చేయాలని కలలోను తలచుకొనని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డిపై అక్రమ కేసులు పెట్టించానని తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా ఖండిస్తున్నా నన్నారు. తాను ఎదుటి వ్యక్తికి నష్టం చేయాలని ఏనాడు భావించనని, తన ఫ్లెక్సీలను కాల్చివేసినా కేసు పెట్టలేదన్నారు. ఇదంతా ఎంపీ అరవింద్ డైరెక్షన్‌లో ఆడిన నాటకమన్నారు. వాజ్ పాయ్ కాలం నాటి బిజెపికి నేటి బిజెపికి ఎంతో తేడా ఉందని, ఇప్పుడంతా ప్రతిపక్ష పార్టీలను వేధింపులకు గురిచేసే బిజెపి ఉందన్నారు. పార్లమెంట్ సభ్యుడైన ఎంపీ అర్వింద్ మాట్లాడే భాష సరిగా లేదన్నారు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తని వారి తండ్రి కూడా ఏనాడు ఇంత నీచంగా మాట్లాడలేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి బిజెపి నాయకుడు తిరుపతి రెడ్డిపై తాను రాజకీయాల్లోకి రాకముందే ఎన్నో కేసులున్నాయని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు ఉన్నా అప్పటి కాంగ్రెస్ నాయకుల సహకారంతో మరుగున పడిందన్నారు. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని పోలీసు వాహనంపై ఎక్కి నష్టం చేస్తే ఊరుకుంటారా అని ప్రశ్నించారు. అలాగే ఒక పోలీసు అధికారి చొక్కా పట్టుకొని నూకేసిన సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన సంఘటన అందరికీ తెలుసన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా తిరుపతిరెడ్డి రాజకీయంగా విభేదిస్తున్నా ఏనాడు తిట్టించుకోలేదని ఎమ్మెల్యే అన్నారు. పరామర్శకు వచ్చిన అర్వింద్ పక్కన, వెనక ఉన్నోళ్లపై భూకబ్జా, క్రిమినల్ కేసులున్నాయని ఇదే ఆరోపణలు బీజేపీలోకి చేరకముందు మీ పార్టీవాళ్లే ఆరోపించా రన్నారు. తనపై ఎలాంటి కేసులు లేవని తన జీవితం తెరిచిన పుస్తకమన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి, సంక్షేమమే ఆలోచనగా పనిచేస్తున్నదని ఇలాగే బీఆర్ ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల ఆలోచన ఉంటుందని, సంక్షేమ ఫలాలు అందరికి అందాలని శాంతియుత వాతావరణం అన్నిచోట్ల ఉండాలని కోరుకుంటామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు గట్టు సతీష్, దావా సురేష్, బాల ముకుందం, బాలే శంకర్, అడువాల లక్ష్మణ్, కూతురు శేఖర్ తోపాటు పలువురు ఉన్నారు.

బీడీ కార్మికులకు భత్యం చెల్లించాలి

నవతెలంగాణ-కోరుట్ల



మాట్లాడుతున్న కార్మిక సంఘం నాయకులు

ఏప్రిల్ 1న నుంచి బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం బీడీ పరిశ్రమ వెంటనే చెల్లించాలని బీడి వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సామల్ల మల్లేశం, సుతారి రాములు తెలిపారు. కోరుట్ల పట్టణంలోని సి. ప్రభాకర్ ఉమ్మడి భవన్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్య నిధి నుంచి కనీస పెన్సన్ రూ.3000 ప్రభుత్వం చెల్లించాలని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద బీడి కార్మికులకు ఇల్లు నిర్మించాలని, ఆయుస్మాన్ భారత్ బీడి కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ పథకాలు సక్రమంగా అమలు చేయాలని, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు 2014 నుండీ పీఎఫ్ కార్డు నుండి పొందిన బీడి కార్మికులకు 2016 జీవన భృతి వెంటనే ఇవ్వాలని, సొంత స్థలం ఉండి గృహ నిర్మాణం చేపట్టేందుకు రూ.5లక్షలు ఆర్థిక సాయం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీడీ సంఘం నేతలు చెన్న విశ్వనాథం, కేవీ అనసూయ, శ్రీ గాదాదేవదాస్, ఎన్నం రాదా, ఎండి ముక్రమ్, రాడం అశోక్, ఎండి ఉస్మాన్, కిరణ్, బాగమ్మ, అందే వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాలరూరల్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు తాగునీరందించేందుకు అభివృద్ధి పనులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రారంభించారు. పట్టణంలోని గొల్లపల్లి రోడ్డులోని వీధి వ్యాపారుల కోసం నూతనంగా నిర్మిస్తున్న షెడ్డుల నిర్మాణాలను పరిశీలించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్, సర్పంచ్ సరోజన -మల్లారెడ్డి, ఎంపీటీసీ మహేష్, ఈఈ సత్యనారాయణ రెడ్డి, డీఈ జలంధర్‌రెడ్డి, ఎంపీవో రవిబాబు, కమిషనర్ డాక్టర్ నరేష్, కౌన్సిలర్ చుక్క నవీన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండల కల్లెడ గ్రామ మాజీ సర్పంచ్, మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ సత్యనారాయణరావును జగిత్యాలలో ఆయన ఇంటి వద్ద పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణానికి చెందిన గోనెపల్లి వీరయ్యగౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళలర్పించారు. అనంతరం అర్బన్ మండల ధరూర్ గ్రామంలో హనుమాన్ దీక్ష స్వాములకు బిక్ష కార్యక్రమం (అన్నదానం)లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

నవతెలంగాణ -ఇబ్రహీంపట్నం



పరీక్షిస్తున్న వైద్యులు

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ దోంతుల శ్యామల, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పొనకంటి వెంకట్, మెట్‌పల్లి డివిజన్ లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ కోట గంగజీవన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. కరీంనగర్ రేకుర్తి వైద్యులు ప్రభాకర్ 275 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 90మందికి ఆపరేషన్ అవసరం కాగా మొదటి విడత 45మందిని రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. రెండో విడతలో మరో 45మందిని ఈనెల 11న తరలించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగినిపెల్లి లక్ష్మణ్,మాజి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేమూరి సత్యనారాయణ,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అలిశెట్టి మోహన్,కోశాధికారి గూడ ముత్యం రెడ్డి, జాయింట్ సెకరేటరి ఆరె రమేష్, సభ్యులు నాంపల్లి రమేష్,నోముల రంజిత్ రెడ్డి, డబ్బా మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య,బోనాగిరి భుమేష్,రెబ్బటి రాజశేఖర్, నాయకులు దొంతుల తుక్కరాం, మామిడి సురేష్ రెడ్డి, దోమకొండ చిన్నరాజం ఏఎన్ ఎం లు,ఆశలు పాల్గొన్నారు.

కోటిలింగలలో అడ్లూరి ప్రమాణం

నవతెలంగాణ-వెల్గటూర్



ప్రమాణం చేస్తున్న లక్ష్మణ్‌కుమార్

జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఎంపీటీసీ, జడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్ దగ్గర నుండి డబ్బులు వసూలు చేశాడని పార్టీ టికెట్లను అమ్ముకున్నడని, మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన ఆరోపణను ఖండిస్తూ తాను ఎవరి దగ్గర ఎటువంటి డబ్బులు తీసుకోలేదని పత్రిక ముఖంగా వెల్గటూర్ మండలం కోటిలింగాల దేవాలయంలో సోమవారం దైవ సాక్షిగా ప్రమాణం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఏవరి వద్ద నుంచి డబ్బులు వసూలు చేశానని, మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. కొప్పుల ఎమ్మెల్యేగా, విప్‌గా, మంత్రిగా ఉండి ఎన్ని కోట్లు సంపాదించారని అవి న్యాయంగా సంపాదించినవే అయితే మంత్రి ఎక్కడికి రావాలో ఎప్పుడు రావాలో చెప్పినట్లయితే నేనే స్వయంగా వస్తాననీ, ఇదేవిధంగా తను సంపాదించిన డబ్బులు ఎటువంటి అధర్మ మార్గంలో సంపాదించలేదని దైవ సాక్షిగా ప్రమాణం చేయాలని అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

రంజీ క్రికెట్ సెలక్షన్స్‌కు 'నలంద' విద్యార్థి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో బీకాం రెండో సంవత్సరం చదువుతున్న వంశీకృష్ణ నైన్ ఏ క్రికెట్ క్లబ్ తరపున క్రికెట్‌కు సెలెక్ట్ అయి, ఆ క్లబ్ తరపున ఏప్రిల్ చివరి వారంలో బ్యాంకాక్‌లో జరిగే ఇంటర్నేషనల్ క్లబ్ క్రికెట్లో ఆడడానికి వెళ్లానున్నాడు. మే మొదటి వారంలో కలకత్తాలో జరిగే రంజీ ట్రోఫీ సెలక్షన్స్‌లో పాల్గొననున్నాడు. అతను, శ్రీరామ్ అనే విద్యార్థి కూడా నలంద కళాశాల తరపున యూనివర్సిటీ టీంలో సెలెక్ట్ అయి చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి యూనివర్సిటీ క్రికెట్ పోటీలలో ఇద్దరు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ప్రాంతాల నుంచి మొట్ట మొదటిసారి రంజీ సెలక్షన్స్ లో పాల్గొంటున్న వంశీకష్ణను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గంగ స్వామి పాల్గొన్నారు.

'బడి'లో సదుపాయాలు కల్పించాలి

ప్రజావాణిలో ఫిర్యాదు

నవతెలంగాణ-జగిత్యాల :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురాతన ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విశ్వంక్ పాఠశాలలో బాత్రూంలు, తాగునీటి సౌకర్యాలు, గదులలో ఫ్యాన్‌లు సరిగ్గా లేవని కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బాలుడి ఫిర్యాదుతో అక్కడున్న జిల్లా అధికారులు, ప్రజలు నివ్వెర పోయారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మల్లాపూర్



ద్విచక్ర వాహన అదుపుతప్పి భర్త మృతి చెందగా భార్యకు తీవ్ర గాయా లైన సంఘటన మండలంలోని మొగిలిపేట గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మొగిలిపేట గ్రామానికి చెందిన చిట్యాల చిన్న నరసయ్య (50) భార్య విజయా వ్యక్తిగత పనుల నిమిత్తం రాఘవపేట గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడడంతో నరసయ్యకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య విజయ తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కుమారుడు చిట్యాల వివేక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్‌గా ఉప్పులేటి నరేష్

నవతెలంగాణ -పెగడపల్లి:పెగడపల్లి



మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏప్రిల్ మాసంలో జరిగే జయంతులతో పాటు అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్‌గా ఉప్పులేటి నరేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా భూపెల్లి యేసురత్నం, ఉపాధ్యక్షులుగా మోదుంపల్లి రాజు, ఆత్మకూరి లక్ష్మణ్, సహాయ కార్యదర్శులు రౌట్ల లచ్చయ్య, కుంటాల రాములు, కొత్తూరి బాబు, సంయుక్త కార్యదర్శులు మోదుపెల్లి అంజిబాబు ,లింగంపల్లి నర్సయ్య, ప్రచార కార్యదర్శిగా రాచర్ల సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి లక్ష్మీరాజ్యం, మండల అధ్యక్ష కార్యదర్శి పొనుగంటి రాజయ్య ఆత్మకూరి చందు, సర్పంచులు మెరుగు శ్రీనివాస్, ఈరెల్లి శంకర్, సీనియర్ నాయకులు బొమ్మెన చిన్న స్వామి, మోదంపెల్లి అంజయ్య, శ్రీరామ్ కరుణాకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-మల్లాపూర్



మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో కొనసాగుతున్న పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా మూడు పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో 465 హాజర య్యారు. పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ రవీందర్ పరిశీలిం చారు. పదవ తరగతి విద్యార్థులు 100శాతం పరీక్షకు హాజరయ్యారని మండల విద్యాధికారి వాసం భీమయ్య తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-మల్లాపూర్



ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని కుసాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కుస్తాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి ముత్తన్న (45) గత నెల 26న వ్యక్తిగత పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చి తిరిగి వెళుతుండగా, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. దీంతో ముత్తన్నకు తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందించారు. చికిత్స పొందుతున్న ముత్తన్న సోమవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

గుడేటిరెడ్డి యువజన సంఘం అధ్యక్షుడిగా ఆంజనేయులు



. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

నవతెలంగాణ-రాయికల్

రాయికల్ పట్టణ గుడేటి యువజన సంఘం అధ్యక్షుడిగా మామిడి ఆంజనేయులు ఎన్నికయ్యారు.సోమవారం పట్టణంలోని సంఘ భవనంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా సురకంటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి సురకంటి రాజారెడ్డి, సంయుక్త కార్యదర్శి నోముల చిన్న రాజేందర్,కోశాధికారి నాగులపల్లి జైహింద్‌రెడ్డిలు ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన యువజన కార్యవర్గ సభ్యులకు సంఘ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ధర్మపురి

ధర్మపురి మండలంలోని జైన సహకార సంఘం అధ్యక్షుడు సౌళ్ల నరేష్ ఆధ్వర్యంలో కేడీసీసీ బ్యాంక్ ద్వారా 53 మంది రైతులకు రూ.60 లక్షల 20వేలు, బావి పైపులైన్ల కోసం రూ. 40 లక్షల 80 వేలు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మూల మోహన్‌రెడ్డి, పాలక వర్గ సభ్యులు కుక్కల చిన్న గంగారెడ్డి, కల్లెపు లక్ష్మి మాధవరెడ్డి, సౌడం రాజయ్య, చిగిరి జలపతి, సముద్రాల సత్తయ్య, నక్కలపెట్ సర్పంచ్ మోగిలి శేఖర్, కొస్నూర్ పల్లె సర్పంచ్ ఎన్నాం లక్ష్మారెడ్డి, ప్రజాప్రతినిధులు,రైతులు నాయకులు సీఈఓ బలమురి సాగర్‌రావు ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ 6
కరీంనగర్, జగిత్యాల
మంగళవారం 4 ఏప్రిల్ 2023

డయల్ 100 ద్వారా 3700 ఫిర్యాదుల పరిష్కారం

కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు



నవతెలంగాణ-కరీంనగర్ క్రైం: శాంతిభద్రతలకు సంబంధించి తలెత్తే సమస్యలపై సత్వరం స్పందన, పరిష్కారం కోసం ఏర్పాటైన డయల్ 100 సేవలకు గత మార్చి నెలలో 3700 అత్యవసర ఫిర్యాదులు అందగా పరిష్కరించినట్లు సీపీ సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనెల 11 మెగా జాబ్ మేళా..

కరీంనగర్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో ఈనెల 11న ఉచిత మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. గీతాభవన్ చౌరస్తా సమీపంలోని పద్మనాయక కళ్యాణమండపం ఆవరణలో ఈ జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, పిజి, ఫార్మసి, బిటెక్, యంటెక్, యంబిఏ, యంసిఏ చదివిన అభ్యర్థులు దాదాపు 5 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. విప్రో, జెన్ ప్యాక్, టాటా సర్వీసెస్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ, ఇండిగో ఎయిర్ లైన్స్, గూగుల్ పే, రిలయన్స్ జియో కంపెనీలతో పాటు దాదాపు 120 ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలను నిర్వహిస్తారని, ఆసక్తి గల అభ్యర్థులు పైన పేర్కొన్న విద్యార్హతలు ఉన్నవారు సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాలని సూచించారు.

ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా బోజ్జ సుధాకర్



నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా కార్యదర్శి గరిగే ప్రభాకర్

నవతెలంగాణ-శంకరపట్నం: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్ ఆదేశాల మేరకు సోమవారం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన బోజ్జ సుధాకర్‌ను జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించినట్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరిగే ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షునిగా నన్ను నియమించినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, జిల్లా అధ్యక్షుడు సాంబారి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి గరిగే ప్రభాకర్ కు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



03 జమ్మికుంట3 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి జడ్పీ హెచ్ఎస్ ఎస్సెస్సీ 2005-06 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పాకాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి 32 మంది పూర్వ విద్యార్థులకు గాను 24 మంది విద్యార్థులు హాజరయ్యారు. పాత జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్మరించుకుంటూ శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. తమకు తోచిన విధంగా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములమవుతామని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి , వేణుగోపాల్, మూస విజయలక్ష్మి, సుధారాణి, వేణు, మాధవి, రేష్మ సరోజన, రామకృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్తి క్వింటాల్‌కు గరిష్ట ధర రూ.7700

నవతెలంగాణ-జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు కాటన్ విడి పత్తి 148 8 క్వింటాళ్లు 93 వాహనాలలో సోమవారం రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర రూ.7700, మాడల్ ధర రూ.7600, కనిష్ట ధర రూ.7250 పలికింది. అలాగే కాటన్ బ్యాగ్స్ లలో 33 క్వింటాళ్లు 18 మంది రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర రూ.7400, మోడల్ ధర రూ.6,500, కనిష్ట ధర రూ.6000 పలికిందని మార్కెట్ సెక్రటరీ గుగులోతు రెడ్డి తెలిపారు.

ఘనంగా హనుమాన్ శోభయాత్ర



హనుమాన్ శోభాయాత్ర

నవతెలంగాణ-జమ్మికుంట: జమ్మికుంట పట్టణంలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం కన్నుల పండువగా హనుమాన్ శోభ యాత్ర నిర్వహించారు. మహావీర్ జయంతి సందర్భంగా శోభ యాత్ర చేపట్టారు. కళాకారుల కోలాటం, డప్పు చప్పుళ్లు, ఆట పాటలు అందరినీ అలరించాయి. మారుతినగర్ లోని దేవాలయం నుండి గాంధీ చౌరస్తా వరకు వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ నామస్మరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొనగంటి మల్లయ్య, సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్ పొనగంటి శ్రీలత, మామిడి ఐలన్న, వట్టెపెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రారంభించిన సర్పంచ్



కంటి వెలుగు ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-శంకరపట్నం: మండల పరిధిలోని అముదాలపల్లి గ్రామ సర్పంచ్ బత్తుల మానస ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,. కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్నామని, కంటి నేత్రాలు సరిగా కనబడకపోతే డాక్టర్ పర్యవేక్షణలో పరీక్షించి ఉచితంగా అద్దాలు ఇస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్యాంప్ మెడికల్ డాక్టర్ సంధ్యారాణి, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తోంది

టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్

నవతెలంగాణ-చొప్పదండి: అదానిని కాపాడాలనే లక్ష్యంతో నరేంద్ర మోడీ, బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అణచి వేస్తోందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ అన్నారు. చొప్పదండిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా రాహుల్ గాంధీని పార్లమెంట్ నుండి బహిష్కరించడాన్ని ఖండించారు. దమ్ముంటే ప్రధాని ఆర్థిక లావాదేవీలపై జేపీసీ వేసి ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని, లేదంటే రాహుల్ గాంధీతో పాటు ఈ దేశ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఆగదన్నారు. ఈ దేశానికి, దేశ ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస రెడ్డి, మునిగాల సుధాకర్ గౌడ్, కొత్తూరి మహేష్, మునిగాల రాజేందర్, సంపత్, భీమయ్య, రాజు, సునీల్, అఖిల్, చరణ్ తేజ్, రాజేష్ పాల్గొన్నారు.

అంబులెన్స్ లోనే నార్మల్ డెలివరీ



నవతెలంగాణ-శంకరపట్నం: అంబులెన్సులోనె ఓ తల్లి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన ఘటన శంకరపట్నం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎరడపల్లి గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ బీ (28) సోమవారం పురిటి నొప్పుల తో బాధపడుతూ ఉండగా స్థానికులు 108 కు ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన వీణవంక అంబులెన్స్ సిబ్బంది ఈఎన్‌టి ఐలయ్య, పైలట్ శ్రీనివాస్.. షేక్ హుస్సేన్ బీ ని తరలిస్తుండగా మార్గ మధ్యలో నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో సిబ్బంది అంబులెన్స్‌లోనే నార్మల్ డెలివరీ చేయగా... హుస్సేన్ బి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డలను వెంటనే కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు.

పండ్లు, కూరగాయలు తిని ఆరోగ్యంగా ఉండాలి

ఎంపీపీ చిలుక రవీందర్



మాట్లాడుతున్న ఎంపీపీ చిలుక రవీందర్

నవతెలంగాణ-చొప్పదండి: ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో తృణధాన్యాలు, ఆకుకూరలు తేనె, బెల్లం ప్రకృతి ప్రసాదించిన పండ్లు, కూరగాయలు తిని ఆరోగ్యంగా ఉండాలని ఎంపీపీ చిలుక రవీందర్ సూచించారు. మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోషణ అభియాన్ పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ చిలుక రవీందర్ హాజరయ్యారు. అంగన్వాడీ టీచర్లు, మగవారు చేసిన వివిధ రకాల తృణ ధాన్యాల వంటలను, ఉపయోగాలను వీక్షించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలు రెడీమేడ్ ఆహారం రెస్టారెంట్లకు దూరంగా ఉండాలన్నారు. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకొని ఆసుపత్రికి వెళ్లకుండా ఉంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, ఎంపీఓ రాజగోపాల్ రెడ్డి, ఆర్ఐ త్రిపాల్ సింగ్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ నరోత్తం రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ, ఏవో వంశీకృష్ణ, మెప్మా ఏడీఎం మానస, సూపర్‌వైజర్ రమాదేవి పాల్గొన్నారు.

బద్దిపల్లిలో కంటి వెలుగు శిబిరం

ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-కొత్తపల్లి: కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లి గ్రామంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ.. కంటి వెలుగు శిబిరం ఐదు రోజుల పాటు ఉంటుందని... ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్టల కరుణా రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి, సర్పంచ్ రాచమల్ల మధు, ఎంపీఓ శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, శిబిరం ఇంచార్జి డాక్టర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాచమల్ల మనోజ్, కళ్ల డాక్టర్ రాకేష్, కార్యదర్శి అఖిల్, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేట్‌ను ఓపెన్ చేయాలి

ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-రామడుగు: పెద్దపెల్లి నిజామాబాద్ రైల్వే లైన్ దేశరాజుపల్లి గ్రామ శివారులోని ఎల్ సీ నంబర్ 25 గేటును ఓపెన్ చేయాలని ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు గ్రామస్తులు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం నుండి వెదిర, వెంకటగిరి గ్రామాలకు వెళ్లేందుకు, తమ భూములు సాగు చేసేందుకు పంట పొలాలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారి అని..గేట్‌ను మూసివేయడం వల్ల రైతులు, గ్రామస్తులమంతా తీవ్ర ఇబ్బందులెదుర్కుంటున్నామని అన్నారు. వెంటనే గేట్‌ను ఓపెన్ చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

చొప్పదండి లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా మల్లేశం



నవతెలంగాణ-చొప్పదండి: చొప్పదండి లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన మహేష్ ని మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా రాము, కోశాధికారిగా రాజేష్ ఎన్నికయ్యారు. ఎన్నికైన వారు 2023-24 సంవత్సరం వరకు కొనసాగనున్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ లింగాల మల్లారెడ్డి



కంటి వెలుగును పరిశీలిస్తున్న ఎంపీపీ మల్లారెడ్డి

నవతెలంగాణ-గన్నేరువరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లింగాల మల్లారెడ్డి అన్నారు. బీచుపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీచు చంద్రారెడ్డి, కాంతాల విక్రం రెడ్డి, వైద్య బృందం, పాలకవర్గ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

కరీంనగర్ రవాణా శాఖ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు



నీళ్లు పోస్తున్న డీటీసీ

నవతెలంగాణ-తిమ్మాపూర్: కరీంనగర్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీటీసీ చంద్ర శేఖర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలంలో కార్యాలయానికి పనుల నిమిత్తం వచ్చే వాహనదారుల దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, చలివేంద్రాన్ని వాహనదారులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ నాగలక్ష్మి, ఏఎంవీఐ రజని దేవి, సిబ్బంది గురు ప్రసాద్, లక్ష్మి నారాయణ, అశోక్, సురేష్, కల్పన, గంగాధర్, కరుణాకర్, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో...

తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కనకయ్య ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ.అనీలా, వీఆర్ఏలు పాల్గొన్నారు.

భట్రాజు సంఘం రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శిగా శ్రీనివాసరాజు



శ్రీనివాస రాజు

నవతెలంగాణ-తిమ్మాపూర్: తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఎన్నికల్లో రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శిగా కరీంనగర్ పట్టణానికి చెందిన ఈలపంటి శ్రీనివాస రాజు సోమవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ బలోపేతానికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. శ్రీనివాసరాజు ఎన్నిక పట్ల రాష్ట్రంలోని సాంస్కృతిక సారధి కళాకారులు, అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బాబు జగ్జీవన్ రామ్ జయంతిని విజయవంతం చేయాలి

ఏఐఏవైఎస్ మండల అధ్యక్షులు

పారునంది జలపతి



పారునంది జలపతి

నవతెలంగాణ-తిమ్మాపూర్: ఈనెల 5న తిమ్మాపూర్ మండల కేంద్రంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు పారునంది జలపతి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి పజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి కోరారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షలను రాష్ట్ర పరిశీలకులు, విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి తరగతి గదిని సందర్శించి, చీఫ్ సూపరింటెండెంట్ దయానంద్‌ను పరీక్ష కేంద్రం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

మొదటిరోజు ప్రశాంతం



విద్యార్థులను చెక్ చేస్తున్న సెంటర్ ఇన్విజిలేటర్

నవతెలంగాణ-జమ్మికుంట: పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు జమ్మికుంట మండలంలో ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి విదుపు శ్రీనివాస్ సోమవారం తెలిపారు. జమ్మికుంట మండలంలో మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలు ఉండగా 949 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయాల్సి ఉండగా ముగ్గురు విద్యార్థులు మాత్రం పరీక్షకు హాజరు కాలేదని, 946 మంది ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా 10వ తరగతి పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా రాసినట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు. కేంద్రంలోకి విద్యార్థులు అందరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి ఆయా సెంటర్లోకి పంపినట్లు ఆయన తెలిపారు.

ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేత



ఎంపీ బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేస్తున్న యూత్ సభ్యులు

నవతెలంగాణ-రామడుగు: యువజన సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని శ్రీ బీరప్ప కురుమ యువసేన యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు యెముండ్ల సాగర్, ఉపాధ్యక్షుడు మ్యాకల మధు, కార్యదర్శి ఎముండ్ల సంపత్, కోశాధికారి ఎముండ్ల శ్రీకాంత్, సలహాదారు జాతరగొండ బీరయ్య, కార్యవర్గ సభ్యులు ఎల్లమ్మల నాగరాజు, వెల్మల రాయుడు, తొంటి గంగమల్లు, వెల్మల కుమార్, గొండ మధు, ఒల్లెం సాగర్ పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం



పోస్ట్ కార్డులు వేస్తున్న యువజన సంఘం నాయకులు

నవతెలంగాణ-తిమ్మాపూర్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా పార్లమెంటు నుండి బహిష్కరించడాన్ని ఖండిస్తూ, ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు సోమవారం తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నబోయిన రవి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీని ప్రశ్నిస్తూ మోడీకి పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు జోనగడ్డల లింగయ్య, కొమ్మెర శ్రీనివాస్, చెన్నబోయిన రమేష్, వరుకోలు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టిన వాలంటీర్లు

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఇంటింటా సర్వే



సర్వే చేస్తున్న వాలంటీర్లు

నవతెలంగాణ-తిమ్మాపూర్: మండలంలోని మహాత్మా నగర్, నుస్తులాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం చేపట్టిన ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆరవ రోజు వాలంటీర్లు గ్రామాల్లో 15 నుండి 29 సంవత్సరాల వయసు గల యువత విద్య, ఉపాధి వివరాలు సేకరించారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వాలంటీర్లు సామాజిక చైతన్యాన్ని కలిగించే పాటలు, జానపద గేయాలు, నాటికలు, జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో మహాత్మానగర్ సర్పంచ్ జక్కని శ్రీవాణి, నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ రావుల రామేష్, ఉప సర్పంచ్ మడుపు శ్రీనివాస రెడ్డి, ఎంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి, కోఆప్షన్ సభ్యులు, వార్డు మెంబర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు శకుంతల, లావణ్య పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా రవీందర్

నవతెలంగాణ-తిమ్మాపూర్: ఎమ్మార్పీఎస్ తిమ్మాపూర్ మండల కన్వీనర్‌గా మండలంలోని ఇందిరా నగర్ గ్రామానికి చెందిన అలువాల రవీందర్‌ను నియమించినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి బాబు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు.

గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలని వినతి



అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కరీంనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొల్ల కురుమల సంక్షేమానికి ఏర్పాటు చేసిన గొర్రెల పంపిణీలో నగదు బదిలీ అమలు చేయాలని సోమవారం అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్‌కు గొర్రెలు మేకల పెంపకదార్ల సంఘం (జీఎంపీఎస్) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పొనగాని మహేష్, కాల్వ సురేష్, నాయకులు కాల్వ నర్సయ్య, పిల్లి రవి, భూస అయిలయ్య, జంగం కొమురయ్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బలగం సినిమా ప్రదర్శన

నవతెలంగాణ-సైదాపూర్:

సైదాపూర్ మండలంలోని వెన్కపల్లి, ఎలబోతారం గ్రామ పంచాయ తీలలో సర్పంచ్ మేకల శిరీష ముకుంద రెడ్డి వెన్కప ల్లి ఎంపీటీసీ సభ్యులు జంపాల సంతోష్, హనుమాన్ దేవాల యం ఆధ్వర్యంలో ఆదివా రం బలగం సినిమాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయ తీ ఆవరణంలో పెద్ద స్క్రీన్లు ఏర్పాటు చేశారు. సినిమా ప్రదర్శన ముందు దండోరా చేస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేశారు. ప్రజలు ఈ చిత్రాన్ని చూస్తూ భావోద్వేగానికి గురయ్యారు.



వావిలాల ఉప సర్పంచ్‌గా స్వరూప ఏకగ్రీవ ఎన్నిక



నియామక పత్రం అందజేస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-జమ్మికుంట:

మండలంలోని వావిలాల గ్రామ ఉప సర్పంచ్‌ను అవిశ్వాసం పెట్టి మూడు నెలల క్రితం తొలగించారు. సోమవారం వావిలాల గ్రామ పంచాయతీలో ఉప సర్పంచ్ ఎలక్షన్స్‌లో భాగంగా వార్డు సభ్యుల్లో ఒకరైన కంకణాల స్వరూపలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పంచాయతీ అధికారి సతీష్ రావు తెలిపారు. ఈ ఎలక్షన్‌లో 8 మంది వార్డు సభ్యులు, సర్పంచ్ హాజరయ్యారు.

మహనీయులు దొడ్డి కొమురయ్య

ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



కరీంనగర్‌లో నివాళులర్పిస్తున్న మేయర్ తదితరులు

నవతెలంగాణ-కరీంనగర్

తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయులు దొడ్డి కొమురయ్య అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు కొనియాడారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మేయర్ సునీల్ రావు, కార్పోరేటర్లు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను అధికారికంగా జరపడం చాలా సంతోషకరమన్నారు. నేటి తరం మహనీయుల ఆశయాలను గుర్తు చేసుకొని వారి ఆశయ సాధనలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు నేతికుంట యాదయ్య, కంసాల శ్రీనివాస్, సరిల్ల ప్రసాద్, ఐలేందర్ యాదవ్, కుర్ర తిరుపతి, కచ్చు రవి, వాల రమణ రావు, అఖిల్ ఫిరోజ్, గందె మాదవి మహేష్, సల్ల శారద రవీందర్, కోల మాలతి సంపత్, పిట్టలు వినోద శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ త్రియంభకేశ్వర్, ఎస్ఈ నాగమల్లేశ్వర్ రావు, ఈఈ కిష్టయ్య, డీసీపీ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో..



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో...

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో సోమవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఆద్యుడైన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడుతో పాటు కమీషనరేట్‌కు చెందిన అధికారులు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ఎస్ శ్రీనివాస్ (శాంతిభద్ర తలు), జి చంద్రమోహన్ (పరిపాలన), ప్రొబేషనరీ ఐపిఎస్ అధికారి గైట్ మహేష్ బాబాసాహెబ్, ఏసిపిలు విజయసారధి, మదన్ లాల్, ప్రతాప్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ముని రామయ్య, సూపరింటెండెంట్లు ఏవిఎస్ చారి, కళాధర్, పార్వతి, ఎస్ బిఐ జి వెంకటేశ్వర్లు, ఆర్ఐ లు సురేష్, మురళి, మల్లేశంలతోపాటుగా అన్నిస్థాయిలకు చెందిన అధికారులు, సిబ్బంది. పాల్గొన్నారు.

జమ్మికుంటలో..



జమ్మికుంటలో నివాళులర్పిస్తున్న కురుమ సంఘం నాయకులు

తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతిని పురస్కరించుకొని స్థానిక కృషి విజ్ఞాన్ కేంద్రం చౌరస్తాలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను కురుమ కులస్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం కుర్మా కుల సంఘ నాయకులు మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య కురుమ కులస్తుడు కావడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒగ్గు రమేష్, గౌడ శ్రీనివాస్, ఎగితే అశోక్, ఆరే శ్రీనివాస్, ఆరె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్‌లో...



సైదాపూర్‌లో ఒగ్గుడోలు బృందం

దొడ్డి కొమురయ్య జయంతి సంధర్భంగా సికింద్రాబాద్ అంజయ్య నగర్‌లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని, తెలంగాణ కోసం పోరాడి అమరుడైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారని అన్నారు.

కొత్తపల్లిలో..



దొడ్డి కొమరయ్య ఫోటోకు పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న రుద్రరాజు

కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చైర్మన్ రుద్రరాజు దొడ్డి కొమురయ్య ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు.దొడ్డి కొమురయ్య గొప్ప నాయకుడని, ఇలాంటి నాయకున్ని గుర్తించిన సీఎం కేసీఆర్‌కు మున్సిపల్ తరపున, కురుమ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వాసాల రమేష్, జేరిపోతుల మొండయ్య, గండు రాంబాబు, చింతల సత్యనారాయణ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి ఫక్రుద్దీన్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు జేరిపోతుల శ్రీకాంత్, గున్నాల రమేష్, ఎస్‌కే బాబా, స్వర్గం నరసయ్య, వేముల చంద్రశేఖర్, కురుమ సంఘం అధ్యక్షులు పెద్ది బీరయ్య, కురుమ సంఘం నాయకులు చిట్యారి శ్రీనివాస్, బైరి రాజు, కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శంకరపట్నం:



శంకరపట్నంలో ... కురుమ సంఘం ఆధ్వర్యంలో

మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో సోమవారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఉడిగే రజిత-తిరుపతి హాజరై పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం వెట్టి సాకిరి విముక్తి కోసం పోరాడిన సాయిధ పోరాట రైతాంగ వీరుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



కొబ్బరికాయ కొడుతున్న కార్పొరేటర్

నవతెలంగాణ-కరీంనగర్:

కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ అభివృద్ధిలో భాగంగా సోమవారం మేయర్ యాదగిరి సునీల్ రావు 11వ డివిజన్‌లో పర్యటించారు. స్థానిక కార్పోరేటర్ ఆకుల నర్మద నర్సన్నతో కలిసి నగరపాలక సంస్థ రూ.25లక్షల నిధులతో ఎస్‌డబ్ల్యూజీ పైపులైన్ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను మేయర్ ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ దంప తులు మేయర్ సునీల్ రావును పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరిం చారు. అనంతరం డివిజన్ ప్రజలతో మాట్లాడి, పలు సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. డివిజన్‌లోని చాలా కాలనీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల లింగయ్య, కొలకాని నర్సయ్య, గుర్రం భాస్కర్ రెడ్డి, ఎలిగేటి ప్రభాకర్ రెడ్డి, బీబీ రత్నం, మధుకర్, తాడెం మల్లేశం, తోట మధు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



మెమొంటో అందిస్తున్న అడిషనల్ డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-కరీంనగర్:

నగరంలోని స్థానిక డీఎం, హెచ్ఓ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్యధికంగా హెచ్ఐవి పేషెంట్స్‌కి ప్రయివేటు సెక్టార్ విశేషమైన సేవలందిస్తున్న డాక్టర్ అంకిత్ సక్సేనా (గుడ్‌లైఫ్ హాస్పిటల్ కరీంనగర్)ని తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వీరి సేవలను గుర్తించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుజాత శాలువా కప్పి, మెమొంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీపీపీసీయూ డీపీఎం సురేందర్ రెడ్డి, డీఐఎస్ శ్రీనివాస్, వైఆర్జీ కేర్ ట్రీట్మెంట్ సపోటార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేస్తారా? చేయరా?

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అనిల్ మాదిగ

నవతెలంగాణ-కరీంనగర్:

ఎస్సీ వర్గీకరణ చేస్తారా..?చేయరా? తక్షణమే బీజేపీ తేల్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. మాదిగల బాధను, ఆవేదనను అర్థం చేసుకొని తక్షణమే ఇచ్చిన మాటకు కట్టుబడి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల చట్టబద్ధత విషయంలో బీజేపీ చేస్తున్న తీవ్రమైన నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బీజేపీ కరీంనగర్ జిల్లా కార్యాలయం వద్దకు వెళ్లి బీజేపీ జిల్లా కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగల ఆవేదన రోడ్లమీదకి రాకంటే ముందే బీజేపీ స్పందించాలని, వర్గీకరణపై స్పష్టమైన కార్యాచరణను ప్రకటించి బిల్లు పెట్టే తేదీని తెలపాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీజేపీతో తాడోపేడో యుద్ధానికి సిద్ధపడతామని హెచ్చరించారు. ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ఇంజం వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ తీవ్రతను అర్థం చేసుకొని కేంద్ర బీజేపీ పెద్దలకు తెలియజెప్పి వర్గీకరణ సమస్య పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాంచందర్ మాదిగ, జిల్లా కన్వీనర్ రాజయ్య మాదిగ, జిల్లా నాయకులు సాగర్ మాదిగ, అంజయ్య మాదిగ, నక్క లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి

లంగన్వాడీల్లో పోషణ్ పక్షం కార్యక్రమాలు

నవతెలంగాణ-ఇల్లందకుంట:



పోషణ్ అభియన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ

పోషణ్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఇల్లందకుంట మండలంలో పోషణ పక్వాడా పథకం చిరుధాన్యాల ప్రదర్శన లో ఎంపీపీ సరిగొమ్ముల పావని-వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లా డుతూ.. ఈ తరానికి పోషకా హారాలు అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డాక్టర్ తులసీ దాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, ఐకేపీ ఏపీఎం రమాదేవి, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

కొత్తపల్లి:



పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీపీ

కొత్తపల్లి మండల పరిషత్ కార్యాల యంలో సో మవారం పోషణ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా మిల్లెట్ ఫుడ్ వంటల పోటీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమా నికి కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై వంటల పోటీల ను తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గర్భిణులకు, చిన్న పిల్లలకు మిల్లెట్స్ ఫుడ్ గురించి అవగాహన కల్పించాలని, మిల్లెట్ ఫుడ్ లాభాలను వివరించారు. అనంతరం అందరూ కలిసి పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంపీ ఓ శ్రీనివాస్, ఏపీవో స్పందన, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజమణి, శాలిని, మల్లేశం, లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం:



గర్భిణులకు పండ్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రతిరోజు పిల్లలు, గర్భి ణులు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఎంపీపీ లింగాల మల్లారెడ్డి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోషన్ అభియాన్ కార్యక్ర మంలో భాగంగా పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని అంగన్వాడి సూపర్వైజర్ సుల్తాని యా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ లింగాల మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు తగినంత పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ టీచర్లను కోరారు. పండ్లు, పూలు, కనుములు పెట్టి ఘనంగా శ్రీమంతం జరిపారు. అనంత రం ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్లెల లక్ష్మి, వైస్ ఎంపీపీ న్యాత స్వప్న, తహసిల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో ఆవు నూరి స్వాతి, అంగన్వాడి సూపర్వైజర్ ఇస్రాత్ సుల్తానియా, ఐకెపి ఎపిఎం లావణ్య, ఆరోగ్య సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

తిమ్మాపూర్:



చిన్నారులు, గర్భవతులు సమయానికి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల స్థాయిలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి రోజు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అలాగే పోషణ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కవంపల్లి పద్మ, ఉప సర్పంచ్ సుభద్ర, ఎంపీఓ కిరణ్ కుమార్, హెల్త్ ఆఫీసర్ ప్రణవ్, ఏపీఎం రామ్మోహన్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ శ్రీలత, పద్మ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

జమ్మికుంట:



చిరుధాన్యాల ప్రాధాన్యతను వివరిస్తున్న అంగన్వాడీ టీచర్లు

జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయంలో అంతర్జాతీయ సిరి ధాన్యాల సంవత్సరం సందర్భంగా మండల గర్భిణుల భర్తలకు, వంటల పోటీలు, సామూహిక శ్రీమంతాలు, వెల్ బేబీ షో కార్యక్రమం అంగన్వాడీ మండల సూపర్వైజర్ ఎ.పద్మ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ సమ్మయ్య హాజరై మాట్లాడారు. చిరుధాన్యాల ప్రాధాన్యత వాటిని ఏ విధంగా తీసుకోవాలి అనే విషయం చాలా వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

ప్రజావాణిలో 204 అర్జీలు

నవతెలంగాణ-కరీంనగర్:

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా వివిధ ప్రాంతాల అర్జీదారుల నుంచి 204 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్, ఆర్డీఓ ఆనంద్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



దరఖాస్తు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

వైభవంగా కిడ్స్ ఫెస్ట్-23

నవతెలంగాణ-కరీంనగర్:

కరీంనగర్ వావిలాలపల్లిలోని సెయింట్ పాల్స్ పాఠశాలలో కిడ్స్ ఫెస్ట్ - 23 పేరుతో సెయింట్ పాల్స్, స్టార్ కిడ్స్, సరస్వతీ నగర్ ప్రి-ప్రైమరీ స్కూల్ విద్యార్థుల వార్షికోత్సవం, యుకేజి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీమతి లీనా ప్రియదర్శిని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి విషయాల పట్ల ఆసక్తి పెంచుకోనేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారికి అవగాహనను, తోడ్పాటును అందించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు రైమ్స్, నాటికలు, నృత్యాలు ప్రదర్శించి తల్లిదండ్రులను ఆకట్టుకొని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో యు.కె.జి. పూర్తి చేసుకొన్న చిన్నారి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ని నిర్వహించి వారికి సర్టిఫికెట్స్ ను అందజేశారు. డైరెక్టర్ శ్రీ రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీమతి లీనా ప్రియదర్శిని, ఉపాధ్యాయులు, సెయింట్ పాల్స్, స్టార్ కిడ్స్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు హాజరై చిన్నారులను అభినదించారు.

